క్లుప్తంగా

ఆలయానికి వెండి తొడుగుల బహూకరణ



కురవి: హైదరాబాద్‌కు చెందిన భక్తులు శ్రీపతి వీరేశం–కళావతి, శ్రీపతి విద్యాసాగర్–శారదాదేవి దంపతులు సుమారు 11 కేజీల 500 గ్రాముల వెండితో తయారు చేసిన ప్రధాన ద్వారం గడపకు తొడుగులను వీరభద్రస్వామి ఆలయానికి బహూకరించినట్లు ఈఓ సత్యనారాయణ బుధవారం తెలిపాడు.

'హ్యూమన్ రైట్స్' సేవలు అభినందనీయం



పెద్దవంగర: హ్యూమన్ రైట్స్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సై రాజు, సర్పంచ్ ప్రవీణ్‌రావు కొనియాడారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో న్యూట్రిషన్ హెల్త్ క్యాంపును హ్యూమన్ రైట్స్ సంస్థ మండల చైర్మన్ రామ్మూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఝాన్సీ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, జీపీ కార్యదర్శి మురళి, ఎస్‌హెచ్‌ఆర్ స్టేట్ హెల్త్ ప్రెసిడెంట్ రవి పాల్గొన్నారు.

సన్మానం



డోర్నకల్: చాప్లాతండా సర్పంచ్ బానోత్ పాండునాయక్‌ను కేరళ ఐజీ లక్ష్మణ్‌నాయక్ బుధవారం సన్మానించారు. ఇటీవల చాప్లాతండా రాష్ట్రస్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారానికి ఎంపికైంది. చాప్లాతండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్ కేరళలో ఐజీగా విధులు నిర్వహిస్తూ స్వగ్రామానికి రాగా సర్పంచ్ పాండునాయక్, ఉపసర్పంచ్ మోహన్, కార్యదర్శి సంపత్‌ను శాలువలతో సత్కరించి అభినందించారు.

ఫైలేరియాపై అవగాహన

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్‌నగర్ సబ్ సెంటర్ ఆధ్వర్యంలో ఫైలేరియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ రక్తపూత పరీక్ష నమూనాలను బుధవారం రాత్రి వైద్య సిబ్బంది సేకరించారు. ఈసందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఫైలేరియాను మొదటి దశలోనే గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ నితిన్, ఆరోగ్య విస్తరణ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ, ల్యాబ్‌టెక్నీషియన్ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్లు రాజేందర్ పాల్గొన్నారు.

ఫలితాల్లో ప్రభంజనం

మహబూబాబాద్ అర్బన్: కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన 3, 5సెమిస్టర్ ఫలితాల్లో నలంద డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ రంగారెడ్డి, కరస్పాండెంట్ సత్యనారాయణ, ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్ బుధవారం తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల బృందం అభినందించింది. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శంకర్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాల్‌రెడ్డి, పారా మెడికల్ ఇన్‌చార్జ్ కృష్ణారావు పాల్గొన్నారు.

సరుకులు అందించాలి

నెల్లికుదురు: రేషన్ లబ్ధిదారులకు 12రకాల సరుకులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు ఇరుగు అనిల్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో బుధవారం పీవైఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రంగయ్య, శ్రీను, నవీన్, శ్రీలక్ష్మి, ఎల్లక్క, సౌభాగ్యవతి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయాలతో ముందుకు..

జిల్లా వ్యాప్తంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు కలిగిన జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా అన్నివర్గాల ప్రజలు ముందుకు పోవాలన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తన జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడన్నారు. దేశంలో ధాన్యాల నిల్వలు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చిన ఘనత జగ్జీవన్ రామ్‌కే దక్కుతుందన్నారు. సాహసి, మేధావి , ఉద్యమకారుడు, పరిపాలనా దక్షుడు జగ్జీవన్ రామ్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్, తదితరులు



తొర్రూరు రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు



మహబూబాబాద్ రూరల్: ఇస్లావత్ తండాలో నివాళులర్పిస్తున్న సర్పంచ్



డోర్నకల్: పూలమాల వేస్తున్న కౌన్సిలర్ సంధ్యారాణి



మరిపెడ రూరల్: అబ్బాయిపాలెంలో..



కేసముద్రం: ఇనుగుర్తి తహసీల్దార్ కార్యాలయంలో..



బయ్యారం: అంబేడ్కర్‌నగర్‌లో..



తొర్రూరు: బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో..



మరిపెడ: అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో..



గార్లలో..



పెద్దవంగరలో..



మహబూబాబాద్ రూరల్: మల్యాల జేవీఆర్ హెచ్ఆర్ఎస్‌లో..

ప్రజల అవసరాలకు అనుగుణంగానే పనులు

● ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్: ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే పనులు చేపట్టడం జరుగుతుందనే వాటికే నిధుల కేటాయింపు జరుగుతుందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలైన ఈదుల పూసపల్లి, జమాండ్లపల్లి, గాంధీపురంతో పలు గ్రామాలలో బుధవారం ఎమ్మెల్యేతోపాటు మున్సిపల్ అధికారులు పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మానుకోట మున్సిపాలిటీకి రూ.50కోట్లు కేటాయించారని ఆ నిధులు కేవలం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని సీఎం ఆదేశించారన్నారు. ప్రజల అవసరాలను తెలుసుకునేందుకే ప్రతి వార్డు తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, నాయకులు వెంకన్న, యాళ్ల మురళీధర్‌రెడ్డి, డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్: సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే, అధికారులు

ముదిరాజ్‌ల అభివృద్ధికి కృషి

ముదిరాజ్‌ల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, వెంకటరమణ, దుర్గేష్, శ్రీనివాస్, మహేందర్, సతీష్, సారయ్య, బాలరాజు , ధర్మయ్య, రాజశేఖర్, నాగార్జున పాల్గొన్నారు.

సభకు తరలిన సీపీఐ శ్రేణులు

నెహ్రూసెంటర్: సీపీఐ ప్రజాపోరు యాత్ర ముగింపు సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభకు మహబూబాబాద్ సీపీఐ శ్రేణులు అధిక సంఖ్యలో బుధవారం తరలివెళ్లారు. ఈసందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు, ఖాజీపేటలో కోచ్‌ఫ్యాక్టరీ ఏర్పాటు, ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో కుమార్, నవీన్, వెంకన్న, మేక వీరన్న, సాంబలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి స్వచ్ఛభారత్ సర్వే

మరిపెడ రూరల్: స్వచ్ఛభారత్ మిషన్ ఫేజ్–2లో భాగంగా రెండో రోజు బుధవారం మరిపెడ మండలం గిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటా సర్వే నిర్వహించారు. స్వచ్ఛభారత్ జిల్లా కోర్డినేటర్ రవికుమార్ ఆధ్వర్యంలో 10 టీమ్‌లుగా ఏర్పడి గ్రామ పంచాయతీ మొత్తం ఇళ్లను సర్వే చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్ధన్, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, రామకృష్ణ, ఐకేపీ సీసీ రుక్మిణి, లెనిన్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిన్నగూడూరు: ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు డీఎస్ రవిచంద్ర, ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండలంలోని జయ్యారం గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించి, కంఠమహేశ్వర ఆలయంలో తాగునీటి సౌలభ్యం కోసం బోరింగ్‌ను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మంగపతిరావు, మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొమ్ము మల్లయ్య, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

మరిపెడ: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీలోని 8వ వార్డులో బుధవారం సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బానోతు కిషన్, నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, పెండ్ర ఉప్పలయ్య, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



మరిపెడలో ప్రారంభిస్తున్న చైర్మన్ నవీన్

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

దంతాలపల్లి: ఈనెల 9, 10వ తేదీల్లో అన్నమయ్య జిల్లా తిరుపతిలో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు దంతాలపల్లి మండలం రామానుజపురం గ్రామానికి చెందిన యువకవి చిర్ర సతీష్‌కు ఆహ్వానం అందినట్లుగా ఆయన తెలిపారు.

గెలుపే ఎజెండా కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మయ్య

బయ్యారం: పార్టీ ఏదైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకయ్య గెలుపే మన ఎజెండా కావాలని పొంగులేటి వర్గానికి చెందిన ఉమ్మడి ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం బయ్యారంలో నిర్వహించిన పొంగులేటి, కోరం వర్గీయుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీలో పనిచేసిన వారికి సరైన గుర్తింపు ఇవ్వటం లేదని పార్టీ ఫిరాయింపుదారులను ప్రోత్సహించి నిజమైన నాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పొంగులేటి, కోరం వర్గీయులు కనకయ్య గెలుపుకోసం పూర్తి స్థాయిలో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో భద్రాద్రి జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, పొంగులేటి వర్గీయులు బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, సత్తిరెడ్డి, భద్రయ్య, సుమన్ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



గుడిసెవాసులతో మాట్లాడుతున్న తహసీల్దార్

మహబూబాబాద్: ప్రజలు దళారుల మాట నమ్మి ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నష్టపోవద్దని తహసీల్దార్ టి.నాగభవాని అన్నారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం శివారు కురవి రోడ్డులో, ఆర్తిగార్డెన్స్ సమీపంలో నందినగర్‌కాలనీ, సిగ్నల్‌కాలనీతోపాటు, పలుప్రాంతాల్లో పేదలు వేసుకున్న గుడిసెలను బుధవారం తొలగించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాలకే స్థలాల కొరత ఉందని ప్రజలు ఆ విషయాన్ని గమనించాలన్నారు. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.ప్రసన్నరాణి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అరెస్టులు.. నాయకుల నిరసనలు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో నాయకులు రాస్తారోకో, ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేశారు. పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి, అనంతరం విడిచిపెట్టారు. – సాక్షి నెట్‌వర్క్



గార్ల: రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు



నెల్లికుదురు: కేసీఆర్ దిష్టబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: పోలీసుల అదుపులో బీజేపీ నాయకులు



దంతాలపల్లి: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



తొర్రూరులో నిరసన తెలుపుతున్న నాయకులు



డోర్నకల్‌లో..



మరిపెడలో..



పెద్దవంగర: ధర్నా చేస్తున్న నాయకులు

ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్ల పరిశీలన

డోర్నకల్: ఈనెల 10న నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నున్నా రమణ తెలిపారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలోని సాయి ఫంక్షన్ హాలులో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధరంసోత్ బాలునాయక్, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, సర్పంచులు వెంకన్న, సమ్మిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బయ్యారం: అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుండెపూడి నవీన్‌కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద మంజూరైన రూ.35వేల చెక్కును జెడ్పీ చైర్‌పర్సన్ బిందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేఘాచారి, మిక్క, లింగన్న పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: మరిపెడ మండలం డీఎస్నార్‌జెండాల్ తండా గ్రామ పంచాయతీకి చెందిన బానోతు సుమన్‌కు మంజూరైన రూ.25వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును బీఆర్ఎస్ యువ నాయకుడు తేజావత్ భరత్‌కుమార్ అందజేశాడు.



బయ్యారం: చెక్కు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు

సంక్షిప్త సమాచారం

భట్రాజు కులస్తులను ఆదుకోవాలి



తొర్రూరు: ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురైన భట్రాజు కులస్తులను ఆదుకోవాలని భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రతికంఠం దేవేందర్‌రాజు కోరారు. భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేందర్‌రాజు ఆధ్వర్యంలో సంఘ నాయకులు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భట్రాజు కులస్తులకు ప్రత్యేక భవనం, ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు యుగంధర్‌రాజు, వెంకటేశ్వర్‌రాజు, మనోహర్‌రాజు, భాస్కర్‌రాజు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

మహబూబాబాద్ రూరల్/నెల్లికుదురు: మహబూబాబాద్ జిల్లాలోని నెల్లికుదురు మండల పరిధిలో అక్రమంగా రవాణా చేస్తున్న ఏడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశామని జిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ శ్రీనివాస్ బుధవారం తెలిపారు. టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో భాగంగా జిల్లాలోని పలు మండలాల్లో విస్తృత తనిఖీలు చేశామని, ఈక్రమంలో నెల్లికుదురులో ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. ఈ తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై సంతోష్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

కురవి: మండల కేంద్రం శివారు ఖమ్మం రహదారిపై బైక్ అదుపుతప్పడంతో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. రాజోలు శివారు హరిదాసు తండాకు చెందిన శరత్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై కురవి నుంచి మోద్గులగూడెం శివారులోని కోళ్లఫారంకు వెళ్తున్న క్రమంలో లారీని తప్పించబోయి బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన పడిపోయాడు. దీంతో శరత్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108లో మహబూబాబాద్‌లోని జనరల్ ఆస్పత్రికి తరలించారు.

వ్యవసాయ బావిలో మొసలి

గూడూరు: మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బుధవారం ఓ రైతు వ్యవసాయ బావిలో మొసలి ప్రత్యక్షం కావడంతో రైతులు ఆందోళన చెందారు. కోడి రవికి చెందిన వ్యవసాయ బావిలో గత సంవత్సరం పాకాలవాగు ఉధృతంగా ప్రవహించిన సమయంలో ఆ నీటిలో కొట్టుకు వచ్చిన మొసలి బావిలో పడి ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. బావిలో మొసలి ఉన్న విషయమై ఫారెస్టు అధికారులకు సమాచారం అందించినట్లు సర్పంచ్ లింగ్యానాయక్ తెలిపాడు.


కర్రతో దాడి.. తలకు తీవ్రగాయాలు

గార్ల: కూలి విషయంలో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో ఓ వ్యక్తి తలకు తీవ్రగాయమైన సంఘటన బుధవారం రాత్రి గార్లలో చోటుచేసుకుంది. వివరాలు.. గార్లకు చెందిన ఉపేందర్, శంకర్‌లు రోడ్డు కల్వర్టు నిర్మాణం పనికి వెళ్లారు. కూలి విషయంలో శంకర్ మద్యం తాగి ఉపేందర్ ఇంటికి వెళ్లాడు. ఉపేందర్ తల్లిని బూతులు తిట్టడంతో శంకర్ తలపై ఉపేందర్ కర్రతో దాడిచేశాడు. శంకర్ తలకు తీవ్రగాయం కావడంతో గార్ల సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించి వైద్యం చేయించారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గార్ల: కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వివాహిత పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన బుధవారం తిర్లాపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు మండలంలోని తిర్లాపురం గ్రామానికి చెందిన జ్యోతి, భర్త కిరణ్‌ల మధ్య గొడవ కావడంతో, జ్యోతి పురుగుమందు తాగింది. వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మానవ మనుగడకు చెట్లు ఆధారం



గూడూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, మానవ మనుగడకు పచ్చని చెట్లు మూలాధారమని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత, వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు. మండలంలోని తేజావత్‌రాంసింగ్‌తండా శివారు కుందేల్‌లాక్యతండాలో బుధవారం గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా తండాలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు భూక్య బాలునాయక్, పాపులు, ఎండీ.జలీల్, భూక్య విజయ, పూర్ణచందర్‌నాయక్, బానోతు రాజు, సోని, సోమలనాయక్ పాల్గొన్నారు.